... ... చాచ్చరిస్తుండగానే, రష్యా వదిలిన కొత్త రాకెట్లా కంపెనీ కారు దూసుకొచ్చింది.

రెబన్ గ్లాసులోంచి మేకల్లా, గొర్రెల్లా మందలు దీరి ఉన్న నిరుద్యోగులకేసి నిర్లక్ష్యంగా చూస్తూ బాస్ కారుతోబాటు దాటివెళ్ళేడు.

ఆయన కారు దిగకుండానే శాల్యూట్ కొట్టి వినయంగా డోర్ తీసిపట్టుకున్న దర్వాన్ కేసి తీవిగా చూస్తూ, అతని 'గుడ్ మార్నింగ్'కి జవాబుగా తలాడించి, ఎండపడగానే మెరిసిన సూటుతో మెరుపులా లోపలి కెళ్ళేడు. [illegible]తస్థుల్ని ఎక్కించే 'లిఫ్టు' లోకి దూరి [illegible]న్స్ నొక్కాడు.

ఉన్నాయి.

అటుపైన ఇటు తిరిగేయి.


ఇటు బెల్లం వాసనకి జేరిన ఈగల్లా తోటి వాళ్ళు కన్పించారు.

ఆ ఈగల్లో తనూ ఒకటి కదా, అన్న భావం మెదలగానే ఎవడి మనసులో వాడు మూలిగేడు.

"ఊఁ....సెంబర్ల ప్రకారం పది మంది చొప్పున పై కెళ్ళండయ్యా!" అన్నాడు అంతవరకూ పర్మిష నివ్వని ప్యూను.

"ఆ మాట వినడం తడవుగా, సినిమా బుక్కింగ్ కౌంటరు వైపు పరుగెత్తుతున్నట్లు 'లిఫ్టు' వైపు వెళ్తున్న పదిమందినీ క్రూరంగా చూస్తూ, "హోయ్....హోయ్....అటు





# ఓన్లీ ఒన్ మర్డర్

కాటూరి రవీంద్ర - త్రివిక్రమ్

కాదయ్యా బాబూ.... మెట్లెక్కిపొండి...." అరిచాడు ప్యూను.

డిగ్రీలు మోస్తున్న వాళ్ళ మనసులు ఆ మొరటుతనానికి చివుక్కుమన్నాయి. ప్యూను కేసి నిస్సహాయతలోంచి పుట్టేకోపంతో చూసి, మళ్ళీ నిరుద్యోగి పోస్టు గ్రాడ్యుయేట్, ఉద్యోగి ప్యూను కన్నా ఎక్కువకాదని గ్రహించి, మెట్లవైపు నడిచేరు.

నిరంజనం చివరి నిరుద్యోగి-అతనికి పిలుపు వచ్చేలోగా, టీబ్రేక్, లంచ్ బ్రేక్, మరో టీబ్రేక్ కూడా పూర్తయ్యాయి.

అక్కడే కూర్చున్నాడు.

అతనికి కడుపులో ఆకలి వెయ్యకకాదు.

శరీరం అలసటతో విశ్రాంతి కోరకా కాదు.

నిముషం కనుమరుగయితే ఉద్యోగందొరకదేమోనని అతనిలో ఎదిగి కూర్చున్నభయం అలా కూర్చోబెట్టింది. కాస్సేపు నిల బెట్టింది. మరి కాస్సేపు అక్కడే

..ు బిడ్డ, చెట్టులా, గాలికి కదుల్తూ వెళ్ళేడు లోపలికి.

పగలంతా ఇంటర్వ్యూలు తీసుకుని అలసిపోయిన బాస్, చెమటని అందంగా అద్దుకున్నాడు.

నిరంజనం వెళ్ళి నమస్కారం చేసాడు.

అతగాడు విశ్రాంతిగా సోఫాలో వాలినట్లు వెనక్కివాలి, కొండ చిలువలా (ఊపిరి) నిట్టూర్పు

**"ఆశ మనిషికి శ్వాస. ఊపిరి పీల్చినంత వరకు ఆశని చంపుకోకూడదు. అప్పుడే మనం వోటమి ఎరుగని మనుషులం. ఈ వందరూపాయల నోటు నీ సమస్యల్ని పరిష్కరించక పోవచ్చు. నిన్ను మరికొంత దూరం నడిపించగలదేమో ప్రయ్నతించు."**

అస్థిమితంగా అటు, యిటుతిప్పింది. చేతులమధ్య చెమటకి తడిపి నానుతున్న డిగ్రీ కాగితాల్ని మధ్య మధ్య మార్చుకోసం గట్టుమీద ఉంచి కాపలా కాయించింది.

ఆ సాయంత్రపు సూర్యుడు నాలుగున్నర గంటలకి చేరాల్సిన మజిలీలో ఉండగా, నిరంజనానికి పిలుపొచ్చింది.

మందువాడని రోగిలా, మమత

విడుస్తూ, "కూర్చో" అన్నాడు.

నిరంజనానికి అనుమానం వచ్చింది.

పొరపాటున నీరసం మీద అలా విన్పించిందేమో!

"నిన్నే.... కూర్చో ఫర్వాలేదు" అన్నాక నమ్మకం కలిగి ఖరీదయిన కుర్చీలో అతి తేలిగ్గా, బెరుగ్గా కూర్చున్నాడు.

అంతలో ఫ్యాను రెండు

--చ్చాయి.

నిరంజనం దృష్టి క్షణకాలం అటు మళ్ళింది.

అంతలోనే అది కాఫీ కాదను కున్నాడు. తను అలా చూడ కూడ దనుకున్నాడు. యథాప్రకారం కూర్చున్నాడు.

బాస్ స్వయంగా అతనికో కప్పు అందిస్తూ, "టేకిట్ ...."అన్నాడు.

అది ఆజ్ఞగా భావించి, గుళ్ళో ప్రసాదంలా వినయంతో, భక్తి లాంటి భావంతో అందుకున్నాడు. (కళ్ళ కద్దుకోకుండా) బాస్ ప్రారం భించగానే తనూ ఆరంభించాడు.

తొందరగా తాగితే ఏమను కుంటాడో....మరీ మెల్లగా తాగితే ఆయన తాగేసిన తర్వాత కూడా తాగటం అమర్యాద ఏమో- వంటి విచికిత్సలో నలుగుతూ, దాదాపు బాస్‌తోబాటు సమానకాలంలో తాగి కప్పు కిందబెట్టబోగా ప్యూనువచ్చి అందుకున్నాడు.

బాస్ సిగిరెట్ పెట్టెతీసి, "ఉడ్ యు లైక్ టు హేవ్?" అన్నాడు ముందుకి జాస్తూ.

ఇద్దరూ తెలుగు వాళ్ళే అయినా సభ్యతకోసం, "నో థాంక్స్ సర్" అన్నాడు నేర్చుకున్న పలుకుల్ని సార్థకం జేస్తూ.

బాస్ నిరభ్యంతరంగా సిగిరెట్ లాగి రిలీవ్‌గా పొగ వదిలాడు.

నిరంజనం కేసి చూస్తూ, "నీ పేరు నిరంజనం కదూ?" లిస్టు మరో మాటు చూడకుండానే 'టాస్' వేశాడు జ్ఞాపకశక్తి మీద.

"యస్ సర్" వినయం.

"నీ తరఫున ఎవరూ రికమండ్ చెయ్యలేదు...."

"నో సర్!"

"ఇక్కడున్న పోస్టు లెన్నో తెలుసా?"

"పది అని పేపర్లో చదివేను సార్...."

"వెయ్యి అప్లికేషన్లొచ్చాయ్!"- ఆగి, అతని మొహంలోకి చూసేడు.

"నా నెంబరే వెయ్యో సార్!" అన్నాడు నిరంజనం బెదరకుండా.

"సో....యూకెన్ ఇమాజిన్! పది రోజుల్నుంచీ ఇంటర్వ్యూలు తీసుకుంటున్నానంటే, ఎన్ని రిక మండేషన్లు నా చెవుల్ని తూట్లు పొడిచి ఉంటాయో...."

"నిజమే సార్...." సాను భూతి నిండిన గొంతుతో అన్నాడు.

"పైగా నా దురదృష్టం ఏమి టంటే-పదిపోస్టుల్నీ, నా చేతుల్తోనే అప్పాయింట్ చెయ్యమని నియ మించబడటం...."

"ఇట్స్ రియల్లీ టీడియస్

ఓపికతో అన్నాడు నిరంజనం. ఆ విధంగా నైనా బాస్‌కి తన మీద ఆపేక్ష కలుగుతుందేమోనన్న ఆశ అతనిలో కొవ్వొత్తిలా వెలిగింది కాబోలు!

బాస్ ఏదో ఆలోచనలో నిమగ్నుడై నిముషం మౌనంగా ఉండిపోయాడు.

నిరంజనం అతని కేసే చూస్తున్నాడు.

ఉదయం కారులో కన్పించిన మనిషికీ, యితనికీ తేడా ఉంది.

అప్పుడు తను బాస్ నన్న సంగతి, నిలువెల్లా ప్రవహించే రక్తంతోబాటు మెదడుని జేరి తీవినీ, దర్పాన్నీ కొని తెచ్చింది కాబోలు.

ఇన్ని దజన్ల మనుషులతో మాట్లాడేక అది మెల్లగా కరిగి, కరుణ రగిలిందేమో!

కరుణ ఎందుకు?

ఎందుకేమిటి- తనింత హాయిగా ఫ్యాను కింద కుషన్ ఛెయిర్లో కూర్చుని నెలకి నాలుగంకెల జీతం దోస్తుంటే, వాళ్ళు చరణ సంగీతం ఆలపిస్తూ, ఆలిండియా చుట్టి వస్తున్నారు!

గ్రాడ్యుయేట్లు, గ్రాడ్యుయేట్లు.... పోస్టుగ్రాడ్యుయేట్లు....

...ఇనర్లు....

డాక్టర్లు....డాక్టర్లు....

నవ్వుకున్నాడు- (వంకాయలు-వంకాయలు.... బీరకాయలు- బీరకాయలు....టమాటాలు: పాటలా తోచి నవ్వుకున్నాడు!)

"ఐ పిటీయు మిస్టర్ నిరంజన్! ఐ కాంట్ హెల్ప్ యూ అదర్ దేన్ దిస్...."

నిరంజనం ఉలిక్కిపడి వాస్తవంలోకి వచ్చాడు.

అతని ముందు కొత్త వంద రూపాయల కాగితం కన్పించింది. అయోమయంగా చూసేడు బాస్ వేపు.

"అయామ్ నాటే బ్యాంక్! కానీ-ఎందుకో నిన్ను చూస్తే యివ్వాలనిపించింది. అందుకు కారణం ఉంది. నాకో స్నేహితుడుండే వాడు. స్కూలు రోజుల్లో మేమిద్దరం ఒకటే ప్రాణంగా బ్రతికాం. వాడి పేరు జనార్ధనం. నీ పేరు, వాడి పేరు పోలికలు ఒకటే. అందుకే నాకీ నిముషంలో వాడు గుర్తుకొచ్చాడు. వాడు చదువులో అఖండుడు. కానీ, అందరికంటే చివరివాడు కాబట్టి, తండ్రి ఆర్జనలో అతని వాటా అతిస్వల్పమైంది. మెట్రిక్యులేషన్‌తో చదు వాగి పోయింది. కలెక్టర్ కావాల్సిన వాడదే ఆఫీసులో గుమాస్తాగా

బాధా, విచారం ఎన్నడూ చూడలేదు నేను. ఎప్పుడూ నిండుగా నవ్వుతుండే వాడు. కొండలు కూలినా చలించేవాడు కాదు. ఒకవేళ నాలాంటి వాడు సాయం చేస్తానన్నా- 'ఒరేయ్, ప్రాణస్నేహితుడివ్వాల్సింది ప్రాణం కానీ, తుచ్ఛమైన డబ్బుకాదురా' అని నిరాకరించేవాడు. అంతటి ఆత్మస్థైర్యం గల మనిషిని మళ్ళీ నా జీవితంలో యింత వరకూ చూళ్ళేదు. సో టు సే మిస్టర్ నిరంజన్! నువ్వు ఇంటర్వ్యూలో చివరివాడివైనందుకు బాధ పడాల్సిందేమీ లేదు. నువ్వు చెప్పక పోయినా నీ వెనుక ఉండగల సమస్యలూ, దయనీయ గాథలూ నేను ఊహించుకోగలను.

"కానీ. ఏం చేస్తాం? ఇవన్నీ మనకి తెలిసిన నీతులు. ఈ ఉద్యోగం రాలేదని నువ్వు క్రుంగిపోవల్సిందేమీ లేదు. ఆశ మనిషికి శ్వాస. ఊపిరి పీల్చినంత వరకు ఆశని చంపుకో కూడదు. అప్పుడే మనం ఓటమి ఎరుగని మనుషులం. ఈ వందరూపాయల నోటు నీ సమస్యల్ని పరిష్కరించక పోవచ్చు. నిన్ను మరికొంతకాలం నడిపించగలదేమో ప్రయత్నించు" బడ్డాడు.

అతన్నింతవరకు ఆవహించి. ఆశాపాశాలు తెగిపడ్డాయి.

కత్తే, విషం లేకుండా హత్య చెయ్యబడ్డ మనిషిలా అయిపోయి అన్నాడు—

"చాలా థాంక్స్ సార్! ఇంత పెద్ద కుర్చీల్లో కూర్చున్న మీరు, మరికొన్ని చిన్న కుర్చీలు చూపిస్తాం రండనంగానే గాలి కంటే ముందుగా దూసుకు వచ్చే నిరుద్యోగికి మీ కథలు, నూరు రూపాయల నోటు టానిక్‌లా పన్చేస్తాయనుకుంటున్న మీ నమ్మకానికి నా జోహార్లు! తోటి మనిషి మీద సానుభూతిని రూపాయలతో చూపించగల అంతస్థుని మీకిచ్చిన దేవుడే నన్నిక్కడికి పంపాడు. కానీ, ఆత్మాభిమానం అమ్ముకోమని కాదు. మీకు లక్షలు తెచ్చిన భార్య నడగండి చెబుతుంది. జనార్ధనమే పూనుకోకపోతే నేను మీకు పక్కా దాన్ని కానని. స్నేహానికీ, నిజాయితీకీ మారుపేరైన ఆ జనార్ధనం గారి కొడుకే యీ నిరంజనం! సెలక్షన్ విషయం తెలిసేదాకా నేనెవరో చెప్పొద్దని ఒట్టేయించుకున్న జనార్ధనంగారి కొడుకుని సార్! వస్తా.... గుడ్‌బై!" ●